# తెలివైన అర్ధాంగి

ఎస్.జగన్ మాధవరావు

''ఇప్పటిదాకా ఎక్కడికి వెళ్ళి వచ్చారండీ!'' అని అడిగింది కాంతమ్మ భర్తను రాగానే.

''రామాపురంలో మన పొలం చూసి వస్తున్నాను'' అన్నాడు కాంతారావు నెమ్మదిగా.

''ఉదయం వెళ్ళారు కదా! ఇప్పుడు సాయంత్రం ఆరు గంటలవుతుంది. పన్నెండు గంటల సేపూవరినాట్లే అయ్యాయా! మీరు భోజనం కూడా చేయలేదు. తిండి లేక ఇంతసేపు ఎలా వున్నారు'' అడిగింది కోపాన్ని అదుపులో వుంచుకుంటూ.

''నేను భోజనంచేశాను. రామాపురంలో తమ్ముడు లక్ష్మణ్ దగ్గర. అక్కడే తిని ఓ రెండు గంటలు రెస్టు తీసుకొని మళ్ళీ పొలం వెళ్ళాను!''

''ఏమిటీ... మన పాలివాళ్ళింట్లో... బద్ధ శత్రువులింట్లో తిన్నారా! ఏ మందో మాకో పెట్టి చంపినా చంపగలవాళ్ళు... ఆ ఇంటి మీది కాకి ఈ ఇంటి మీద వ్రాలకూడదని శాపించినవాళ్ళింట్లో భోజనం చేశారా! మీ తమ్ముడే అయినా కర్కశంగా తిట్టి, హీనంగా చూసి 'ఛీ' అన్నవాళ్లింట్లో ఎలా బుద్ధి లేక తినబుద్ధి వేసిందండీ! పొలంలో వాటా, ఆస్తిలో వాటా, ఇంటిలో వాటా ఎలా తీసుకోగలిగాడు! ఆడపిల్లల తండ్రివని నీపై జాలైనా లేకుండా ఎలా వ్యవహరించాడు!! 'ఇల్లరికం' ఆస్తి, ఈ ఆస్తీ సంపాదించి, లక్షాధికారిగా హాయిగా వున్నాడు. 'అన్నయ్య' అని అయినా లేకుండా 'వీడు' 'వాడు' హీన పదజాలంతో ఛీత్కారం చేశాడే. అలాంటి వాళ్ళింట్లో భోజనం ఎలా చేయబుద్ధివేసిందండీ! అక్కడికి మూడు కిలోమీటర్ల దూరమే కదండీ! మీకు సైకిల్ కూడా వుంది కదండీ! అలాంటప్పుడు ఆ ఇంటి కూడు గతికే ఖర్మ ఎలా పట్టిందండీ?'' కోపం ప్రదర్శిస్తూ ప్రశ్నించింది.

''ఎంత పాలివాళ్ళయినా తమ్ముడే గదా కాంతం! రక్తం ఇద్దరిలో ప్రవహించేది ఒకే తల్లిది కదా! ఇల్లరికం పోయినా ఈ ఇంటి ఆస్తి న్యాయంగా ఇవ్వవలసిందే కదా! నీ మాట ప్రకారం ఇవ్వనంటె, కోర్టు ద్వారా సాధించాడు. ఆమాత్రం దానికి మనం పగలు పెంచుకోవడం ఎందుకు!! ఎంతైనా నా కన్నా చిన్నవాడు. ఏదో తెలిసీ తెలియక మాట్లాడినా, మనం తప్పు పట్టుకోవద్దు! ప్రేమతో పిలిచి అన్నం పెడితే, వద్దని ఎలా అవగలను. అందుకే అక్కడ భోజనం చేసి వచ్చాను. నన్ను మర్యాదగా, గౌరవంగానే చూశారు.''

''ఏం మాట్లాడుతున్నారండీ! ఏమన్నా తెలివిగా ఆలోచించే మాట్లాడుతున్నారా! ఈ చేతి ఉప్పుకారం తిని, మీ చేతి కష్టం అనుభవించి, చదువుకుని, పెద్ద ఉద్యోగం వెలగబెట్టి, మన చేతుల మీదుగా ఘనంగా పెళ్లి కూడా చేసుకుని, ఆ కృతజ్ఞతగా ఏం మేలు చేశాడు. మేలు చేయకపోగా కీడు చేశాడు. అన్నిట్లో హక్కు సంపాదించుకున్నాడు. చిన్నప్పుడు అనుభవించిన దానికి, ఖర్చులు పెట్టినదానికి కూడా కొంత డబ్బు ఇవ్వలేదు. మీ మెతకతనంతో ఇరవై వేలు నష్టం పొందాము. మీ కష్టనష్టాలలో ఆదుకోక పోగా అంతటా పాలి పగతో, నిన్ను అణగద్రొక్కుతున్నాడు. అలాంటి వాళ్ళను పట్టుకొని, వారి తియ్యని మాటలకు భ్రమసి వాళ్ళను వెనకేసుకొస్తున్నారు. కాని మీ కివేమీ అర్థం కావండీ! తెల్లనిదాంట్లో నల్లని కుళ్ళు వుండేది మీకు కన్పించదు. ఏం బుద్ధావతారమండీ! నా మాటలు మీ తలకేం ఎక్కవండీ! నా బాధ- మీకర్థం కాదండీ! అంతా నా ఖర్మ... నా ప్రారబ్ధం!'' అంటూ తలపట్టుకొని కూర్చుండిపోయింది.

''అంత రాద్ధాంతం చేస్తావెందుకు కాంతం! వాడికి కృతజ్ఞత లేకుంటే మనమేం చేస్తాం! మన ధర్మం మనం చేశాము. పాపమో, పుణ్యమో వాడే అనుభవిస్తాడు. నేను బుద్ధావతారాన్నే! ఎవరికేం కీడు చేయడం లేదు, మంచీ చేయడం లేదు.అ oదుకోసం నన్ను అనడం ఎందుకు కాంతం! అంతా నీ ఇష్టప్రకారమే జరుగుతున్నది కదా! నీ తెలివితేటలే సాగుతున్నవి కదా! ఇంకా నన్నవడం ఎందుకు? ఉన్నదాంట్లోనే మనం, మన పిల్లలూ బ్రతుకుతారు. పెళ్ళిళ్ళు అవుతాయి. ఒకరి మీద ఎందుకు ఆధారపడడం''—ఇంకా ఏదో అనబోతుంటే మధ్యలో కాంతం అందుకొని ''మీరు తెలివి లేదని ఒప్పుకుంటూనే అన్నిట్లో తల దూర్చి మరింత చిక్కుముడి చేస్తూ, సమస్యలు తెస్తున్నది మీకు తెలుసా! నేను ఎంత తెలివిగా వ్యవహరించినా మగ మహారాజుగా— మీ మాటలకీ, చేతలకీ ప్రాధాన్యం ఇస్తూ లోకులు మిమ్మలను వాడుకుంటున్నది మీకు తెలుసా! మెత్తగా మాట్లాడి, మెతకతనంతో లొంగి ఎంత నష్టం తెస్తున్నారో తెలుసా!

మీకు లౌక్యం తెలియదు. మీ నాన్నగారిలా వ్యవహారకర్త కాదు. మీ తమ్ముడిలా యుక్తిపరులు కాదు. మీ మెతకతనంతో మీరు బాగుపడకపోగా, మిమ్ములను నమ్ముకొన్న మీ భార్యగా, భాగస్తురాలనైన నేను బాగుపడడం లేదు. నేను ఎడ్డిదానిని అయినా బాగుండు. నేనూ మీ మెతకతనంతో చావో—బ్రతుకో—గడిపి వుండవచ్చు!

## రడ్‌యార్డ్ కిప్లింగ్ వ్యాఖ్యపై వచ్చిన కథలు

శ్రీ బీయార్ —'చిదంబర రహస్యం
శ్రీ ఆర్.వి.రమణప్రసాద్–'వల'
శ్రీ విరించి –'అకారణం'
శ్రీమతి ఎం.విద్యుల్లత –'ఓహ్హో! నా పెళ్ళామా
శ్రీమతి భాగవతుల లలిత శర్మ –'(అ) సావేరి'
శ్రీ వెల్చేరు చంద్ర శేఖర్ –'క్లెవర్ గర్ల్'
శ్రీమతి కొవ్వలి నాగేశ్వరి –'ఆకూ-వక్క'
శ్రీమతి నెల్లూరి పార్వతీదేవి – 'ఇల్లుపట్టిన శని'
శ్రీ ఎస్. జగన్ మాధవరావు – 'తెలివైన అర్ధాంగి'

రఃమొత్తం తొమ్మిది కథలలో ఏది ఉత్తమమైనది నిర్ణయించే బాధ్యత పాఠకులదే. ఈ కథలను 17-1-86 సంచిక నుంచి ప్రచురిస్తున్నాము.

పాఠకులు కూపన్‌లో నాకు నచ్చిన కథ 'పేరును వ్రాసి పంపితే ఎక్కువ ఓట్లు వచ్చిన రెండు కథలకు 'కవిసమ్రాట్' విశ్వనాథ సత్యనారాయణ గారి రచనలు ఇప్పటి వరకూ లభ్యమైనవి చేరి ఒక సెట్ బహూకరిస్తాము. పాఠకులు 9 కథలను వరుసగా చదవాలి. 9 వ కథ ప్రకటించిన వారం రోజుల వరకు పాఠకులు తమ ఓట్లను పోస్ట్ కార్డుల ద్వారా కూడా తెలియపరచ వచ్చును.

—ఎడిటర్

### నాకు నచ్చిన కథ కూపన్

కథ పేరు ---------------------------
పంపిన వారి పేరు ---------------------
చిరునామా -------------------------
------------ ----------------------

(సంతకం)

కాని నాకో తెలివి ఇచ్చాడు కదా దేముడు. తప్పు ఏమిటో, వెదు ఏమిటో గ్రహించే మేధ వుంది కదా! మీలా నేనూ పడి వుండలేను కదా! అందుకే నా వ్యవహారంతోనైనా ఈ సంసారాన్ని, ఈ సమస్యలను బాగు చేసుకుందామంటే మీరు పడనివ్వడం లేదు. దుష్టులకు దూరముందామంటే, మీరు చేతులు కలిపి వస్తారు. మళ్ళీ మీరేమో మంచివాళ్ళుగా పేరు తెచ్చుకుంటారు. నేను నిష్ఠూరం పాలవుతాను. కర్పూరంలా హరించుకు పోయినా ఆస్తినైనా కాపాడుకోవాలని నేను ప్లాన్ వేస్తే, మీరు ఆటంకం తెస్తున్నారు. దయచేసి నా మాట వింటారా, లేదా! నేను ఉరిపోసుకుని చావాలా? మీకే దిష్టమో చెప్పేయండి! ఆ విధంగా చేస్తేనన్నా మీకు శాంతిగా వుంటుంది. అప్పుడు మీ ఇష్ట ప్రకారం చేసుకోవచ్చు!'' అన్నది మరీ విసిగిపోయి, ఏడుస్తూ.

''నాకు నీ మీద కోపం ఏమీ లేదు కాంతం! కొంత మెతకతనం, జాలి దయాధర్మం వుండి ఇలా చేస్తున్నాను కానీ, మన ఆస్తి నష్టం చేయాలని వుంటుందా! ఇప్పటి నుంచి నువ్వు చెప్పినట్లు వింటాను. నువ్వు గీచిన గీత దాటను. తెలిసిందా కాంతం!'' అన్నాడు బుజ్జగింపుగా.

''కోపం లేదు. తాపం లేదు. కానీ, గీచిన గీత దాటనంటూనే, కానిపనులు చేస్తూ తలనొప్పి తెస్తూనే వుంటారు. వింటాను, వింటాను అంటూనే, తోచిన పనులు చేస్తూనే వున్నారు. కాని ఒక్క పని మాత్రం చేయండి. ఆ రామాపురంలోని భూమిని అమ్మి వేయాలి. ఈ వేసవిలో సుచరిత, సుకన్యల పెళ్ళిళ్ళు ఒకేసారి చేసేయాలి. సంబంధాలు రెడీగానే వున్నాయి. కట్నం కానుకలకు డబ్బు కావాలి కదా! ఆ రెడ్డి రాఘవయ్యగారిని ఒకసారి తీసుకుని రండి. మీరు మాత్రం మధ్యలో మాట్లాడుతూ కూర్చోకండి! కావలిస్తే సినిమా ప్రోగ్రాం వేసుకోండి! కాని, మాటల్లో దూర్చకండి! సంతకాలు పెట్టమన్న దగ్గర పెట్టండి. డబ్బు ఖర్చులు ఎలా పెట్టాలో, ఎలా చేయాలో నాకు తెల్సు. మీరు సలహాలు, సంప్రతింపులు చేయవద్దు. మౌనిలా, బుద్ధిగా వుంటేనే ఈ కార్యం జరుగుతుంది. లేకుంటే నేను మీతో కాపురం చేస్తూ జీవించలేను. ఇక నాకు చావే గతి అవుతుంది. ఏమంటారు?'' అడిగింది కాంతం!!

''అలాగే, నీవు చెప్పినట్లే వింటాను. సరేనా! ఇంత పెద్ద కార్యం-కార్యక్రమం పెట్టుకొని చస్తాను — ఉరేసు కుంటాను అంటావు. పెళ్ళి కావల్సిన పిల్లలుండగా నీ కిదేం బుద్ధి పుట్టింది. చక్కగా పెళ్ళిళ్ళు పేరంటాలు వుండగా, నీవు చావడం కూడదు. సరే నేను రెడ్డి రాఘవయ్యగారింటికి వెళుతున్నాను'' అన్నాడు కాంతా రావు.

''వెళ్ళి ఏ వేళాకొస్తారో కాని, ఈ రోజుకు వద్దు. రాత్రి పది అవుతున్నది. పొద్దుపోతున్నది. భోజనంచేసి పడుకోండి! నేను రేపు ఉదయమే మా అన్నయ్య ఊరు వెళుతున్నాను. అక్కడ సుచరిత, సుకన్యలున్నారు కదా! తోలుకొని వస్తాను. నేను వచ్చేసరికి ఎల్లుండి మంగళవారం సాయంత్రం కావచ్చు. మీరు రేపు రెడ్డి రాఘవయ్యగారిని కల్సి ఎల్లుండి నాల్గు గంటలకు రమ్మనండి! రేపు భోజనం చేసి, పట్నం పోయి స్టాంపు కాగితాలు పట్టుకురండి. ఈ విషయాలు మూడో మనిషికి తెలవ వద్దు. నీకూ, నాకూ, రెడ్డి రాఘవయ్యగారికి తప్ప మరో మనిషికి తెలిస్తే------''.

''అమ్మమ్మా! ...అంత మాటనకు కాంతం... నేను నువ్వు చెప్పినట్టే అక్షరాలా పాటిస్తాను. బిడ్డలు నా బిడ్డలు కాదా! వారి పెళ్ళి ముచ్చటలు నా ముచ్చటలు కావా! నన్నలా పరాయివాడిని చేసి మాట్లాడకు కాంతం!'' అన్నాడునెమ్మదిగా. ''గుణం మంచిదే కాని... మెతకతనమే తెస్తుంది తిప్పలు... లేవండి భోజనానికి---'' అంటూ కాంతం వంటింట్లోకి వెళ్ళగా కాంతారావు బాత్‌రూం కేసి నడిచాడు.

